# మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

**భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**
**భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటి ప్రచారం**



భూదాన్‌పోచంపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 25 : తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్‌లో పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలంతా మరొకసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 13, 12, 7, 9, 10, 11, 5, 6 వార్డుల్లో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలిసి మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా మ్యానిఫెస్టోలో నిర్ణయించారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని చెప్పారు. ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకు ముందు స్థానిక మద్దెలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, గుండు మధు, కర్నాటి రవీందర్, దేవరాయ కుమార్, కుడికాల అఖిలాబలరాం, పెద్దల చక్రపాణి, నాయకులు రమేశ్, కరుణాకర్‌రెడ్డి, బాలనర్సింహ, కిరణ్, వెంకటేశం, మల్లేశంగౌడ్, శ్రవణ్, నర్సింహ, శ్యామ్, ప్రవీణ్, రాజేశ్వరి, విజయలక్ష్మి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారం..

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన సతీమణి పైళ్ల వనితారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని హన్మాపురంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టి మాట్లాడారు. పైళ్ల శేఖర్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి గెలిపించి అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. భువనగిరి ఆదర్శ నియోజకవర్గంగా మారాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : కారు గుర్తుకు ఓటు వేసి పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 18, 25, 27వ వార్డుల్లో ఆయన కూతురు పైళ్ల మన్వితారెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, పట్టణాధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



హన్మాపురం గ్రామంలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి



సమ్మద్ చౌరస్తా సమీపంలోని కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కుమార్తె మన్వితారెడ్డి

## అనారోగ్యంతో వంగాల స్వామి గౌడ్ మృతి

- నివాళులర్పించిన ప్రముఖులు



స్వామిగౌడ్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

నల్లగొండ/వలిగొండ, అక్టోబర్ 25 : వ్యాపార వేత్త, బీజేపీ నాయకుడు వంగాల స్వామిగౌడ్ అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున హైదారాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో మృతి చెందారు. స్వామిగౌడ్ పార్థివ దేహాన్ని నల్లగొండ రాఘవేంద్ర కాలనీలోని ఆయన నివాసంలో ప్రజల సందర్శనార్థం కొద్దిసేపు ఉంచారు. అనంతరం ఆయన స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నెమలి కాల్వకు తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. స్వామిగౌడ్ 1974లో బీఏ పూర్తి చేసి వ్యాపారం ప్రారంభించారు. 1988లో కాంగ్రెస్ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన 2001 నుంచి 2004 వరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత టీడీపీలో చేరి మిర్యాలగూడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. 2010 నుంచి 14 వరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేసిన ఆయన 2014లో హుజూర్‌నగర్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో బీజేపీలో చేరి అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్లు బండ నరేందర్‌రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి స్వామిగౌడ్ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలయ్ బలయ్

భువనగిరి సిటీ, అక్టోబర్ 25 : దసరా పండుగను పురస్కరించుకొని భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీదేవి, సివిల్ జడ్జి మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయమని, స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి అని, ప్రతి ఒక్కరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వంచ దామోదర్‌రెడ్డి, బొబ్బల కేశవరెడ్డి, బాబూరావు, నర్సింహయాదవ్, స్వామి, బొమ్మ వెంకటేశ్, ఆకుల ఆంజనేయులు, శ్రీధర్, రవికుమార్, అర్జున్, వేదేశ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీదేవి

## రమణానంద మహర్షికి జగద్గురు బిరుదు ప్రదానం



జగద్గురు బిరుదు అందుకుంటున్న రమణానంద మహర్షి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 25 : మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరం లో పీఠం అధిపతి సిద్ధ గురు రమణానంద మహర్షికి ప్రమీలా శక్తిపీఠం ఆధ్వర్యంలో జగద్గురు బిరుదును ప్రదానం చేశారు. నాలుగు వేదాలను స్వరసహితంగా పరిష్కరించి ప్రచురించడమే కాకుండా 2 వేల శివలింగాలను ప్రతిష్ఠించి మూడు అడుగుల బంగారు కామ స్ఫటిక లింగాలను నెలకొల్పి దశ మహావిద్యా దేవతామూర్తులను ప్రతిష్ఠించి లోకానికి వైదిక శివ సహస్రనామస్తోత్రాన్ని వివరించిన ఆధ్యాత్మిక గురువుగా రమణానంద మహర్షిని కొనియాడారు. చతుర్వేదాల్లోని ఒక్కో మంత్రానికి ఒక హోమ కుండం చొప్పున 20,348 ఏర్పాటు చేసి ఒకే పర్యాయం చతుర్వేద మంత్రాలతో సామూహిక మహాయజ్ఞ మహాక్రతువును నిర్వహించిన గొప్ప మహానుభావుడని, ఆయనకు బిరుదును ప్రదానం చేయడం సంతోషకరమని ప్రమీలా పీఠం నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎస్‌కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 25 : మండలంలోని ఇంద్రియాలలో ఎస్‌కేపీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పాలెం శివకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, జగదీశ్వర్, మహేందర్, స్వామి, రమేశ్‌రెడ్డి, ఉపేందర్, రాజేశ్వర్, రాజశేఖర్, శివ, తిరుమలేశ్, మల్లేశ్, సందీప్‌కుమార్, భరత్, అరవింద్, పరమేశ్, శివశంకర్, మురళి, శివ, భరత్ పాల్గొన్నారు.



మహిళలకు చీరెలు పంపిణీ చేస్తున్న రామకృష్ణ

## నామినేషన్ల ప్రక్రియపై అవగాహన అవసరం

- కలెక్టర్ హనుమంత్ కొండిబా



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంత్ కొండిబా

భువనగిరి కలెక్టరేట్ : నామినేషన్ల ప్రక్రియపై అవగాహన అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కొండిబా రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు నామినేషన్ల పరిశీలన, ఫారమ్ 7ఏ దరఖాస్తు ప్రిపరేషన్‌పై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, ఉపసంహరణ వంటి అంశాలు కీలకమని, వాటిపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ కోసం చేయాల్సిన పనులు, రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం ఏర్పాట్లు చేసుకోవాలని, ఏ సిబ్బంది ఏ పనులు చేయాలనేది ముందే నిర్ణయించుకోవాలని సూచించారు. నామినేషన్ వేసే అభ్యర్థి నామినేషన్ల పరిశీలన రోజుకు 25 ఏండ్లు నిండి ఉండాలని, నామినేషన్ వేశాక అభ్యర్థితో ప్రమాణం చేయించాలని, ప్రమాణం చేసినట్లుగా ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థికి రూ.5 వేలు, మిగతా వారికి రూ.10 వేల ధరవాతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, వీరారెడ్డి, భువనగిరి ఆర్డీఓ అమరేందర్, తాసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

బీబీనగర్, అక్టోబర్ 25 : నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని కలెక్టర్ హనుమంత్ కొండిబా సూచించారు. మండలంలోని గూడూరులో డీసీపీ రాజేశ్చంద్ర ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్, పోలీస్ బలగాలతో కలిసి ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా పోలీస్ శాఖ, సీఆర్‌పీఎఫ్ బలగాలతో భద్రత కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినా, ప్రలోభాలకు గురిచేసినా సి-విజిల్ యాప్ ద్వారా కంప్లైంట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ అమరేందర్, ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ యుగేంధర్‌గౌడ్, తాసీల్దార్ శ్రీధర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



బీబీనగర్ : గూడూరులో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



తాసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 25 : ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. బుధవారం తాసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవలంబించాల్సిన కార్యాచరణపై తగు సూచనలు చేశారు. ఆయన వెంట తాసీల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ మంజులారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పీవీ హరికిషన్‌రావు, సర్వేయర్ రజనీకాంత్ ఉన్నారు.

## ఎమ్మెల్యే పైళ్లను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

వలిగొండ, అక్టోబర్ 25 : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఎంపీటీసీ నోముల మల్లేశం అన్నారు. బుధవారం రెడ్లరేపాక గ్రామంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఓట్లు పడేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.